క్లుప్తంగా

రైతులకు రుణమాఫీ చేయాలి

చిట్యాల : గ్రామీణ బ్యాంకుల్లో ఖాతాలు కలిగి ఉన్న రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్ శుక్రవారం ప్రభుత్వాన్ని కోరారు. ఏపీజీవీబీ బ్యాంకు జనవరి 01నుంచి టీజీవీబీ (తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు)గా మారడంతో పాటు ఐఎఫ్ఎస్సీ కోడ్ మారడంతో ఇక్కడ రుణాలు పొందిన రైతులకు ప్రభుత్వ రుణమాఫీ చేసినప్పటికీ రుణమాఫీ కాలేదని ఆయన పేర్కొన్నారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుని రుణాలను మాఫీ చేయాలని ఆయన కోరారు.

మృతిచెందిన మెడికల్ విద్యార్థులకు సంతాపం


మాట్లాడుతున్న వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పుల్లారావు

నల్లగొండ టౌన్ : గుజరాత్‌లో జరిగిన విమాన ప్రమాదంలో 242మంది మృతి చెందగా అందులో 20మంది మెడికల్ విద్యార్థులు మరణించడం బాధాకరమని ఎన్జీ కళాశాల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు అన్నారు. శుక్రవారం కళాశాల మైదానంలో వాకర్స్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం మౌనం పాటించి మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి


ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏఓ

మర్రిగూడ : ఫర్టిలైజర్స్ దుకాణాదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందించాలని ఏఓ సాహస్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేసి మాట్లాడారు. ఫర్టిలైజర్స్ దుకాణాదారులు దుకాణం వద్ద ధరల పట్టికను ఏర్పాటు చేయాలనని, రైతులకు విత్తనాలు, ఎరువులు విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే అందించాలన్నారు. అదేవిధంగా నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిన రైతులు ఆధార్, భూమి వివరాలు, బ్యాంక్ పాస్‌బుక్స్ జీరాక్స్ ప్రతులతో రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బొనుకుంట తూము పూడ్చివేత

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ మండలంలోని అప్పాజీపేట గ్రామశివారులో గల బోనుకుంట తూమును శుక్రవారం రైతులు పూడ్చివేయించారు. బ్రాహ్మణవెల్లెంల నుంచి కుంటలోకి నీరు వస్తుండడంతో తూము వద్ద గేట్లు లేకపోవడంతో చెరువు నుంచి నీరు వృథా పోతుంది. అందుకు ఇరిగేషన్ అధికారులను సంప్రదిస్తే స్పందన లేకపోవడంతో రైతులు సొంత ఖర్చులతో జేసీబీతో తూమును పూడ్చివేయించారు. తక్షణమే అధికారులు కుంటకు నిధులు మంజూరు చేసి తూములకు మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

బాలలు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి


పుస్తకం విడుదల చేస్తున్న ఎంఈఓ, విద్యార్థులు

కనగల్ : బాలలందరూ బాలసభలో పాల్గొని నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని హెచ్ఎం, ఎంఈఓ పద్మ కోరారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నమాదారం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల బాలసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం బుచ్చిరెడ్డి రాసిన ఊగుతున్న ఉయ్యాల పుస్తకాన్ని ఎంఈఓ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకయ్య మృతికి నివాళి

తిప్పర్తి : మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వనపర్తి సైదులు తండ్రి వనపర్తి వెంకయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. అతడి మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, బొనగిరి దేవేందర్, కందుల లక్ష్మయ్య, జ్యోతి, నాగేశ్వరావు, మైనం నాగయ్య, యాదయ్య ఉన్నారు.


నివాళులర్పిస్తున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

నత్తనడకన హైలెవల్ బ్రిడ్జి పనులు

- 2024 డిసెంబర్‌లో రూ.2.75కోట్లతో ప్రారంభం
- 6నెలలు కావస్తున్నా పిల్లర్ల దశలోనే పనులు
- వర్షాలు రాకముందే బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజల వేడుకోలు


పిల్లర్ల దశలోనే ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు

చండూరు : మండలంలోని అంగడిపేట, బంగారిగడ్డ గ్రామాల మధ్య నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఎన్నో ఏళ్ల ఆయా గ్రామాల ప్రజలు మెరపెట్టుకోగా ప్రజల కోరిక మేరకు ఎట్టకేలకు మార్చి 2023లో బ్రిడ్జి మంజూరైంది. కానీ డిసెంబర్ 2024న అధికారులు టెండర్లు పిలిచి పనులు అప్పగించారు. పనులు అప్పగించి 6నెలలు పూర్తి కావస్తున్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ఇంకా పిల్లర్ల దశలోనే సాగుతున్నాయి. ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో రూ.2.75కోట్లతో చేపడుతున్న ఈ పనులను కాంట్రాక్టర్ ఒప్పందం ప్రకారం జూన్ నెలాఖరుకల్లా పూర్తి చేయాల్సి ఉంది. జూన్ నెల మొదటి నుంచే వర్షాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బ్రిడ్జి పనులకు ఆటంకం కలగవచ్చు. పనులు వేగవంతం చేసి వేసవిలోనే పూర్తయ్యేలా చేసివుంటే ఈ వర్షాకాలంలో వాగు వచ్చినా రాకపోకలకు ఇబ్బంది జరగదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గతంలో వరదల వల్ల వాగు వస్తే 1 లేదా 2 రోజులు మండల కేంద్రానికి రాకపోకలు అపేయాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఈ బ్రిడ్జి నిర్మాణంతో మండలంలోని దాదాపు 10గ్రామాలు పక్కన ఉన్న నాంపల్లి, మర్రిగూడ మండలాల ప్రజలు కూడా చండూరు వెళ్లాలంటే వర్షాలతో వాగు వస్తే అంతరాయం లేకుండా రాకపోకలు సాగించొచ్చు. గతంలో వరదలు వచ్చిన సమయంలో వరద దాటికి చిన్నచిన్న ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయి. సంబంధిత ఏఈ పనులపై పర్యవేక్షణ లోపం వల్లే పనులు నాణ్యతగా, వేగంగా చేయలేక పోతున్నారనే విమర్శలు ఎదురవుతున్నాయి. వర్షాలు ఇంకా తీవ్రం కాకముందే అధికారులు కాంట్రాక్టర్‌తో రెండు షిఫ్టుల్లో పనులు జరిగేలా చర్యలు తీసుకుని బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పిల్లర్ల దశలోనే పనులు



అంగడిపేట, బంగారిగడ్డ గ్రామాల మధ్య నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి పనులు ఇంకా పిల్లర్ల దశలోనే ఉన్నాయి. పనులు ప్రారంభించి దాదాపు 6నెలలు కావొస్తుంది. అనువైన ఎండాకాలం మొత్తం పనులు చేయకుండా మే నెలలో పిల్లర్ గుంతలు మెదలుపెట్టారు. వర్షాలు ఎక్కువ కాకముందే చేస్తే బాగుంటది. అధికారులు ఎవరూ పనులను పర్యవేక్షించడం లేదు.

– పల్లె యాదయ్య, బంగారిగడ్డ

3నెలల్లో పనులు పూర్తిచేయిస్తాం



బ్రిడ్జి నిర్మాణ పనులు 3నెలల్లో పూర్తవుతాయి. పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. అగ్రిమెంట్ ప్రకారం పూర్తవ్వడానికి 9నెలల సమయం ఉంది. అంతలోపే పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకుంటాం. కాంట్రాక్టర్లతో పనులు త్వరగా చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం.

– శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఏఈ, చండూరు

పూడికతీత పనులు త్వరగా పూర్తిచేయాలి


పూడికతీత పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని నాళాల్లో పూడికతీత పనులు త్వరగా పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ అన్నారు. 100రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలోని వివిధ వార్డుల్లోని నాళాల్లో పూడికతీత పనులు చేపడుతున్నారు. ఈ పనులను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. భారీ వర్షాలు రాకముందే పూడిక తీత పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం తడి- పొడిచెత్తతో తయారు చేసే ఎరువులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయంలో పొదుపు సంఘాల మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీడీఎంఏ డిప్యూటీ డైరెక్టర్ సాయినాథ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గడ్డం శ్రీనివాస్, నాగరాజు, ప్రదీప్‌రెడ్డి, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వినతి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రామగిరి(నల్లగొండ) : తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వారికి పెన్షన్‌తో పాటు ఇంటి స్థలం మంజూరు చేయాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ తోట నరసింహాచారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. వేలాదిమంది అమరత్వం, లక్షలాదిమంది పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వ 10సంవత్సరాల పాలనలో ఉద్యమకారులను ఉద్దేశపూర్వకంగా విస్మరించిందని, ఫలితంగా ఉద్యమకారులు ఆర్థికంగా గుర్తింపు లేక మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 18నెలలు అవుతున్నా నేటికీ ఉద్యమకారుల హామీలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఇందూరు సాగర్, గుండెబోయిన నాగేశ్వరరావు, వంటిపాక యాదగిరి, వెంకటేశం, జి.యాదగిరి, ఎల్.క్రాంతికుమార్, ధీరావత్ వీరనాయక్, బి.నర్సింహులు, రాపోలు శ్రీనివాసులు, కల్లూరి అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి


ధర్నా చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

నల్లగొండ టౌన్ : వైద్యుల నిర్లక్ష్యంతో గర్భంలోనే శిశువు మృతికి కారకులైన వైద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, గాంధీ ఆస్పత్రిలో వెంటిలెటర్‌పై చికిత్స పొందుతున్న జటావత్ ఝాన్సీ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని లంబాడా హక్కుల పోరాట సంఘం, గిరిజన విద్యార్థి సంఘం, గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా మాతాశిశు ఆరోగ్య కేంద్రం ఎదుట ఆయా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గుడిపల్లి మండలం కేశన్నపల్లి తండాకు చెందిన జటావత్ ఝాన్సీ ఈ నెల 6న ప్రసవం కోసం ఆస్పత్రిలో చేరిందన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో గురువారం మృత శిశువుకు జన్మనించిందని, ఆమెకు అధిక రక్తస్రావం కావడంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారన్నారు. అక్కడ ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కుంటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు గణేష్‌నాయక్, వెంకట్‌బంజారా, సైదానాయక్, శంకర్‌నాయక్, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు


కనగల్ : పర్వతగిరిలో దరఖాస్తులు తీసుకుంటున్న తహసీల్దార్ పద్మ


కట్టంగూర్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న డీటీ ఫ్రాంక్లిన్ ఆల్‌బర్ట్

కట్టంగూర్ : భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్‌బర్ట్ అన్నారు. శుక్రవారం మండలంలోని అయిటిపాముల, ఈదులూరు గ్రామాల్లో అధికారులు రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. అయిటిపాముల గ్రామంలో 243, ఈదులూరులో 204 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారంతో మండలంలో రెవెన్యూ సదస్సులు ముగిశాయి. ఈదులూరులో ఆక్రమణకు గురైన చెరువులు, కుంటలు కబ్జా చేసిన వారి చర్యలు తీసుకోవాలని హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో డీటీకి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా గ్రామస్తులు అసైన్‌మెంట్ కమిటీలో పేరు లేకుండా పొందిన అక్రమ పట్టాను రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అదే విధంగా అయిటిపాముల గ్రామంలో గ్రామస్తులు అక్రమ రిజిస్ట్రేషన్‌లు రద్దు చేయాలని కోరుతూ వినతిప్రతం అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ ఎస్.కుమార్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, కార్యదర్శులు ఉన్నారు.

సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

కనగల్ : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బి.పద్మ అన్నారు. మండలంలోని పర్వతగిరి, ఎం గౌరారం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు ఆమె హాజరై దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడారు. పర్వతగిరిలో 107, ఎం గౌరారంలో 14 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పార్వతమ్మ, వై.విఘ్నేశ్వర్‌రెడ్డి, డి.సునీత, యాదగిరి, జీపీ కార్యదర్శులు వేమిరెడ్డి రాజేందర్‌రెడ్డి, చైతన్య, జూనియర్ అసిస్టెంట్లు ఎస్‌కె లతీఫ్, సరిత, పద్మ, హనుమంతు, ముత్తయ్య, రవి పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం


వట్టిమర్తిలో కూలే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభం


చువ్వలు తేలి ప్రమాదకరంగా ఉన్న స్తంభం

చిట్యాల : మండలంలోని వట్టిమర్తి గ్రామంలో వ్యవసాయ పొలాల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. గ్రామ శివారులో చెరువు సమీపంలోని దూదిగామ సత్తయ్య, బెల్లపు యాదయ్యలకు చెందిన వ్యవసాయ పొలాల మధ్యలో ఉన్న రెండు విద్యుత్ స్తంభాలు పూర్తిగా వంగిపోయి గట్టిగా వీచే ఈదురుగాలులకు కూలేస్థితిలో ఉన్నాయి. మరికొన్ని స్తంభాలకు చువ్వలు తేలి ప్రమాదకంగా మారాయి. దీంతో రాబోయే వానకాలం వ్యవసాయ సీజన్‌లో పంట పొలాల్లో పనిచేసే రైతులకు ప్రాణహాని జరిగే అవకాశం ఉంది. వెంటనే విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్‌స్తంభాలను తొలగించి నూతన స్తంబాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మర్రిగూడ : శివన్నగూడలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద మాట్లాడుతున్న సూపర్‌వైజర్లు


కనగల్ : చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల

చిట్యాల : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోదమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వట్టిమర్తిలో నిర్వహించిన అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, పంచాయతీ కార్యదర్శి రమేష్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జానకి, ఉపాధ్యాయులు సరస్వతి, ఇందిర, అరుణ పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీలకు పంపించాలి

మర్రిగూడ : చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎం.శ్రీలత, ఎస్.యశోద అన్నారు. శుక్రవారం మండలంలోని శివన్నగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ మాట – అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం చిన్నారులకు పూలను అందించి ఆహ్వానించారు. అదే విధంగా చిన్నారులకు, తల్లులకు ఎగ్ బిర్యానీ చేసి వడ్డించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ అమృత, ఆశా, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ : రెండున్నర ఏళ్లు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని డీడబ్ల్యూఓ (జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి) కృష్ణవేణి అన్నారు. మండలం పరిధిలోని వెల్మకన్నె అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు స్వాగతం పలుకుతూ అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అన్ని సౌకర్యాలతో అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటలతో బోధన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీడీపీఓ లావణ్యకుమారి, ఏసీడీపీఓ వెంకటమ్మ, హెచ్ఎంలు సుభాస్, మహేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివేషా, టీచర్లు వనజ, సంతోష, గ్రామస్తులు ఎల్లప్ప, మహేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

కనగల్ : మండలంలోని కురంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మమాట– అంగన్‌వాడీ బాటలో భాగంగా శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల, శిరీష, సుజాత, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

వసతిగృహంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని ప్రభుత్వ వెనకబడిన బాలుర వసతిగృహంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ హాస్టల్ వార్డెన్ నర్సింగరాజు శుక్రవారం తెలిపారు. హాస్టల్‌లో ప్రవేశం పొందేందుకు గాను విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, పాఠశాల బోనఫైడ్, బ్యాంక్ అకౌంట్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. హాస్టల్‌లో 3వ తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు వసతి కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు 8121481255ను సంప్రదించాలని కోరారు.

కేతేపల్లి : మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహంలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వసతిగృహ సంక్షేమ అధికారి భీమనబోయిన అశోక్ శుక్రవారం తెలిపారు. వసతిగృహంలో 70 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ప్రవేశం పొందేందుకు ఆసక్తి గల ఎస్సీ విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులతో పాటు 4పాస్ ఫొటోలు, పాఠశాల బోనఫైడ్ జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో ప్రవేశానికి మండలంలోని ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ వసతిగృహ సంక్షేమాధికారి వరికుప్పల రాజు శుక్రవారం తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు వారు ఆధార్, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, బోనఫైడ్, మెమో, నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకోని రావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9398616006కు సంప్రదించాలన్నారు.

6వతరగతిలో ప్రవేశానికి అడ్మిషన్లు ప్రారంభం

శాలిగౌరారం : మండలంలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో 6వతరగతిలో ప్రవేశానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ శుక్రవారం తెలిపారు. ఆన్‌లైన్‌లో అర్హత పరీక్ష రాయని అన్ని గ్రామాల విద్యార్థులు కూడా అడ్మిషన్లు పొందవచ్చన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి

మాడుగులపల్లి : రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని కుక్కడం గ్రామ సమీపంలో గల విశాఖ ఇండస్ట్రీయల్ కంపెనీకి వచ్చి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకోని మాట్లాడారు. అనంతరం నాగన్నగౌడ్‌ను కార్మికులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం


నకిరేకల్ : వల్లాభాపురం పాఠశాలలో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంఈఓ నాగయ్య

నకిరేకల్ : మండలంలోని వల్లాభాపురం ప్రాథమిక పాఠశాలలో కొత్తగా చేరిన 15మంది విద్యార్థులకు శుక్రవారం ఎంఈఓ మేకల నాగయ్య సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జగతి, ఉపాధ్యాయులు సయ్యద్, సైదులు, అమృత, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని దామెరబీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన 1వతరగతి విద్యార్థులకు శుక్రవారం పాఠశాల హెచ్ఎం ఉదావత్ లచ్చిరాం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చదువు ఒక్కటే మన అందరి జీవితంలో వెలుగు నింపుతుందని, కావున విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోకుండా చదువును కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.మంజులత, కొండ శ్రీనివాస్, మీనా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మల్లమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి


వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నల్లగొండ టౌన్ : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలో మిషన్ భగీరథ ఎస్ఈకి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కనీస వేతనం చట్టాలు అమలు చేయకుండా మిషన్ భగీరథ కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల వేతనాలు వెంటనే పెంచి 2024 నుంచి ఏరియర్స్‌తో సహా కలిపి చెల్లించాలని ఆయన కోరారు. ఏజెన్సీలతో సమావేశం ఏర్పాటు చేసి వేతనాలు పెంచకపోతే పోరాటం చేస్తామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కెఎస్.రెడ్డి, ఎండీ.జానీ, ఎ.సైదులు, టి.సత్యనారాయణ, ఎం.రామకృష్ణ, ఎస్.మహేష్, పి.రాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత


మల్లయ్యకు చెక్కు అందజేస్తున్న నాయకులు

శాలిగౌరారం : మండలంలోని రామగిరి గ్రామానికి చెందిన నిమ్మల మల్లయ్యకు ఇటీవల పక్షవాతం రావడంతో చికిత్స తీసుకుని ఇంటి వద్ద ఉంటున్నాడు. ఆయనకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.60వేల చెక్కును కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మొగుళ్ల శ్రీను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లోడంగి సైదులు, వీరస్వామి, మహేష్, పరమేష్, యాదయ్య ఉన్నారు.

లయన్స్ క్లబ్ సేవలను విస్తృత పరచాలి

చిట్యాల : లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల వారు తమ సేవలను విస్తృత పరచాలని జిల్లా గవర్నర్‌లు యారాల ప్రభాకర్‌రెడ్డి, తీగల మోహన్‌రావు, గోలి అమరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించాలని, పాఠశాలల్లో వసతుల కల్పనకు చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహ, కోశాధికారి శ్రీకాంత్, పాటి మాధవరెడ్డి, పందిరి రమేష్, వాసా విద్యాసాగర్, రామ్మోహన్, బుస్సా శ్రీనివాస్, వనమా వెంకటేశ్వర్లు, రంగా వెంకటేశ్వర్లు, ఏళ్ల రవికుమార్ పాల్గొన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

గట్టుప్పల్ : వానాకాలం–2025కు రైతు భరోసా పథకానికి రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి రేవతి శుక్రవారం తెలిపారు. కొత్తగా 05–06–2025 వరకు భూమి పట్టాలు చేసుకున్న రైతులు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, గతంలో డబ్బులు వచ్చిన రైతులు కొత్తగా ఎటువంటి జిరాక్స్‌లు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.